క్లుప్తంగా

మండల స్పెషలాఫీసర్‌గా జగదీశ్వరరెడ్డి



వెల్దుర్తి: మండల ప్రత్యేకాధికారిగా వ్యవసాయ శాఖ ఏడీఏ జగదీశ్వర రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయించి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. నాడు నేడు ద్వారా జరుగుతున్న పనులను నాణ్యతగా చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు ముందుంటానన్నారు. వెనుకబడిన మండలాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి పర్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

దుర్గి ఇన్‌చార్జి ఎంపీడీఓగా షేక్ గౌసియా బేగం



దుర్గి: దుర్గి మండల అభివృద్ధి అధికారిగా షేక్ గౌసియా బేగం నియమితులయ్యారు. ఈమె ప్రస్తుతం రెంటచింతల మండల ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తూ అదనంగా దుర్గి ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇన్‌చార్జి ఎంపీడీఓగా వ్యవహరించిన జీఎల్ ఎన్ గుప్తా స్థానిక కార్యాలయంలోనే ఈఓపీఆర్‌డిగా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కారం కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు. ప్రజలకు నిత్యం అధికారులు అందుబాటులో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని స్థానిక అధికారులకు సూచించినట్లు తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆమెకు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు. బాధ్యతలు చేపట్టిన ఆమెకు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ

వెల్దుర్తి: మండలంలోని కొత్తపుల్లారెడ్డిగూడెంలో మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కేతావత్ పాండునాయక్, వాటర్ ఎయిడ్ ఇండియా ఐఏస్ మాడెబోయిన గురుప్రసాద్‌లు వేద మంత్రాల మధ్య భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ రూప్లి బాలునాయక్ పాల్గొని మాట్లాడారు. మంచినీటి ట్యాంకును వాటర్ ఎయిడ్ ఇండియా వారు గ్రామంలో నిర్మించటం సంతోషకరమన్నారు. ఈ ట్యాంకు నిర్మాణం ద్వారా గ్రామంలో మంచినీటి సమస్య తీరుతుందన్నారు. ట్యాంకు నిర్మాణంతో పాటు ప్రతి ఇంటికి ట్యాప్ స్టాండ్, ఇంకుడు గుంతలు నిర్మిస్తున్నందున మురుగు సమస్య కూడా దూరమౌతుందన్నారు. కార్యక్రమంలో వాటర్ ఎయిడ్ ఇండియా సిఎఫ్ కుమారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డును స్వీకరించిన పురపాలక సంఘ కమిషనర్



మాచర్ల: జిల్లా స్థాయిలో కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల యొక్క మార్పులు, చేర్పులు వెంటనే పరిష్కరించి ఉత్తమ అత్యున్నత ప్రతిభ కనబర్చిన మాచర్ల పురపాలక సంఘ కమిషనర్ ఈవి రమణబాబుకు జాతీయ ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో లభించిన ఉత్తమ అవార్డును జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ తరపున డిస్ట్రిక్ట్ రెవెన్యూ అధికారి వినయ్ అందజేశారు. నర్సరావుపేటలోని డీఆర్‌ఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబుకు ఉత్తమ అవార్డు సర్టిఫికెట్‌ను వినయ్ అందజేశారు. పురపాలక సంఘ పరిధిలో ప్రతి ఓటరు సమస్యను పరిష్కరించడంతో పాటు ఉత్తమ ప్రతిభ పురపాలక సంఘంగా జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన మాచర్ల కమిషనర్‌కు ఈ అవార్డు రావడంతో పలువురు అభినందించారు.

ముగిసిన ఎస్పీఎఫ్ వాలీబాల్ పోటీలు

విజయపురిసౌత్: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్ పర్యవేక్షణలో డ్యాం ఇన్స్‌పెక్టర్ ఎం భాస్కర్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో ఎస్పీఎఫ్ సిబ్బందికి నిర్వహించిన వాలీబాల్ టోర్నీ ఫైనల్‌లో నరేష్ జట్టు విజయం సాధించింది. బుధవారం నరేష్ వర్సెస్ ప్రవీణ్‌కుమార్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ నిర్వహించగా నరేష్ జట్టు విజయం సాధించింది. గత మూడు రోజులుగా జరుగుతున్న వాలీబాల్ టోర్నీలో 5 జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి. గెలుపొందిన టీమ్‌కు నేడు బహుమతులు అందజేయనున్నట్లు ఇన్స్‌పెక్టర్ భాస్కర్ తెలిపారు. టోర్నీ విజేతగా నిలిచిన నరేష్ జట్టును ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్, ఇన్స్‌పెక్టర్ భాస్కర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ ఎస్‌ఐ విజయకుమార్, ఏఎస్‌ఐలు నరసింహం, దయానంద్, ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



లబ్ధిదారులకు పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: రాష్ట్రంలోని ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందజేయడంతో పాటు ప్రతి గడపకు తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు దేశ చరిత్రలో ఒక గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని రోప్‌వే కాలని, 9వ వార్డుకు చెందిన కౌన్సిలర్ జగన్నాధం శివయ్య, మందా సంతోష్, దాసరి అగ్గిరాముడుల ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నిర్వహించారు. పెద్ద ఎత్తున 9వ వార్డు ప్రజలు మహిళలు, పార్టీ నాయకులు పీఆర్కేకు పూలు చల్లి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్టీ కాలనీలో వార్డు, కోడెల శివప్రసాద్ నగర్ ప్రాంతంలో పీఆర్కే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల ముఖా ముఖి మాట్లాడుతూ ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీలతో పాటు పేద ప్రజల కోసం నిరంతర కృషి చేస్తున్న ఘనత సీఎం జగన్‌దేనన్నారు. అందరి కుటుంబాల్లో వెలుగు నింపేందుకే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ లబ్ధిని వివరిస్తూ ఈ సందర్భంగా వారిని ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై మంచి స్పందన లభించిందన్నారు.

ఆ వార్డుకు చెందిన స్థానికులు కొన్ని సమస్యలను ప్రస్తావించగా పీఆర్కే వాటిని పరిష్కరిస్తామని హామీనిచ్చారు. వార్డులో 294 మంది లబ్ధిదారులను కలిసి కరపత్రాలను అందజేసి ప్రభుత్వ పథకాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నవరత్న పథకాలను, అభివృద్ధి పథకాలను గ్రామ సచివాలయ వ్యవస్థ వల్ల ప్రజలకు అందుతున్న ప్రజా సేవలను, లబ్ధిదారులకు నగదు నేరుగా వారి ఖాతాలోకి జమ అవుతున్న తీరును వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ చైర్మన్‌లు తురక కిషోర్, అబ్దుల్ జలీల్, వైస్ చైర్మన్ పోలూరి నరసింహ్మారావుతో పాటు ఆయా వార్డుకు చెందిన కౌన్సిలర్‌లు జగన్నాధం శివయ్య, మందా సంతోష్, షేక్ సుభాని, చవ్వా బాలస్వామిరెడ్డి, తేరాల సిద్దయ్య, ఎం శ్రీనివాసరావు, చంద్రకుమార్, మాచర్ల చిన ఏసోబు, మాజీ కౌన్సిలర్ వేముల కళ్యాణి, రాష్ట్ర కృష్ణ బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ అంజిలు గడప గడపకు కార్యక్రమంలో పిఆర్కేతో ఉత్సాహంగా నడిచారు. వారితో పాటు వార్డుకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు ఉప్పుతోళ్ళ వెంకటేశ్వర్లు, దాసరి నాగేశ్వరరావు, జగన్నాధం కుసరయ్య, రమావత్ బాలునాయక్, దాసరి సుబ్బరాయుడు, దాసరి నాగరాజు, శారం వేణు, దాసరి సుబ్బయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబుతో పాటు పురపాలక సంఘం సిబ్బంది, సచివాలయ అడ్మిన్, వాలంటీర్లు, ఆయా వార్డుకు చెందిన పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



దాచేపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది



కిడ్స్ పాఠశాలలో నమూనా పోలింగ్ విధానాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



సీనియర్ ఓటరును సన్మానిస్తున్న తహసీల్దారు ప్రసాద్



చక్రధర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ రమేష్‌కుమార్

మాచర్ల: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ జి రమేష్ కుమార్, ఎంఈఓ వేముల నాగయ్యలు అన్నారు. పట్టణంలోని వేరు వేరుగా చక్రధర్ డిగ్రీ కళాశాల, కిడ్స్ పాఠశాలలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాల్లో వారు బుధవారం మాట్లాడారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రమేష్‌కుమార్ మాట్లాడుతూ పౌరులంతా ఓటు హక్కు గురించి తెలుసుకుని నిబద్ధతతో ఓటు వేయాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే ఓటు హక్కు గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మహేశ్వరరెడ్డి, వీఆర్‌ఓ కొండలరావు, అధ్యాపకులు జి వెంకట్, రాణి, సుభాని విద్యార్థు పాల్గొన్నారు.

కిడ్స్ పాఠశాలలో

పట్టణంలోని సొసైటీ కాలనీ రహదారిలో ఉన్న కిడ్స్ పాఠశాలలో మండల విద్యా శాఖాధికారి వేముల నాగయ్య, పాఠశాల హెచ్ఎం జెవిఎన్ రామకృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. అనంతరం వారికి నమూనా పోలింగ్ విధానాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల హెచ్ఎంలు కెవి రమణ, కెసిపి జనరల్ మేనేజర్ జివిపిఎస్ చౌదరి, ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ కార్యదర్శి రమణ, ఉపాధ్యాయులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎస్‌కెబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

పట్టణంలోని ఎస్‌కెబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా'' జె లక్ష్మీకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ 18సం''రాలు నిండగానే ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు

గురజాల : ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని రెవెన్యూ డివిజనల్ అధికారి కె అద్దెయ్య సూచించారు. నగర పంచాయతీ పరిధిలో మెయిన్ రోడ్డులో అంతర్జాతీయ ఓటు దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఓటుకు అర్హులైన వారంతా ఓటు హక్కునకు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి వజ్రాయుధం లాంటిదన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు ద్వారా ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవడం జరుగుతుందని, అదే విధంగా సమాజంలో అవినీతి రహిత పాలనను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఓటు హక్కు ఎంతో విలువైనదని ఓటును నోటుకు అమ్ముకోవద్దని నినాదాలు చేశారు. అనంతరం బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మీసాల దానియేలు, నగర పంచాయతీ కమిషనర్ అన్నదాత మోహన్ శ్రీనివాస్, సుబ్బారావు, ఆర్డీఓ తహసీల్దార్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత

దాచేపల్లి : ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని నగర పంచాయతీ చైర్మన్ షేక్ ఖాదర్‌భాషా అన్నారు. జాతీయ ఓటు దినోత్సవాన్ని బుధవారం నగర పంచాయతీలో నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని, రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు బాధ్యతగా వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, సీఐ షేక్ బిలాలుద్దీన్, ఎస్‌ఐలు శివనాగరాజు, సంధ్యారాణి, సీనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్, స్థానికులు షేక్ డాడీ పాల్గొన్నారు.

ఓటు హక్కు ఎంతో విలువైనది

మాచవరం: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని తహసీల్దారు సీహెచ్ ప్రసాద్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని మాచవరం, పిన్నెల్లి జెడ్పీ స్కూల్స్‌లో వంద ఏళ్లు పైబడిన సీనియర్ ఓటర్లకు సన్మాన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో వంద ఏళ్లు నిండిన సీనియర్ ఓటర్లను సన్మానించి, ఓటు హక్కు గొప్పతనాన్ని వివరించారు. ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహనా కల్పించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ భూషణం, రెవెన్యూ సిబ్బంది, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ పీఆర్ ఇంజినీర్‌గా శ్రీనివాసరెడ్డి



రెంటచింతల: మండల పంచాయితీరాజ్ ఏఈ (పీఆర్‌ఏఈ)గా విధులు నిర్వహిస్తున్న పాశం శ్రీనివాసరెడ్డిని అతను చేసిన సేవలను గుర్తిస్తూ జిల్లా ఉత్తమ ఇంజినీర్‌గా వరుసగా 4వ సారి ఎంపిక చేసినట్లు పంచాయితీరాజ్ ఎస్ఈ వైసీ సుబ్బరాయుడు బుధవారం తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మండలంలో 12 కి 12 సచివాలయాలు, 13 కి 13 రైతుభరోసా కేంద్రాలను సకాలంలో పూర్తిచేయడానికి ఏఈ శ్రీనివాసరెడ్డి ఎంతో కృషిచేసి జిల్లా ఉన్నతాధికారుల మన్ననలను పొందారు. ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సహకారంతో మండలంలోని 11 గ్రామాల్లో రూ. 20 కోట్ల విలువైన సీసీరోడ్లు, మరో రూ.13 కోట్లతో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ క్లినిక్‌లు, అమోల్ పాలకేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు వంటి అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేయడంలో శ్రీనివాసరెడ్డి కీలక పాత్ర పోషంచారు. గత 32 సంవత్సరాలుగా ఎక్కడ ఏఈగా విధులు నిర్వహించినా ఆ ప్రాంతానికి చెందిన నేతలతో, ప్రజలతో కలిసిపోయి మంచి అధికారిగా పేరు పొందడంతో పాటు ఉన్నత అధికారుల సహకారంతో ప్రభుత్వ గుర్తింపు పొందుతున్నారు. గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రమైన నర్సరావుపేటలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్ పురస్కారాలను అందుకోనున్నారు.

27 నుంచి చింతపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం

కారెంపూడి: ఈ నెల 27 నుంచి నాలుగు రోజుల పాటు మండలంలోని చింతపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నిర్వహించనున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో కారెంపూడిలో బుధవారం పీవీఆర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమం అభివృద్ధి ఫలాలు పూర్తిగా అందాలనేదే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. అక్బర్, గ్రామ సర్పంచ్ ఉన్నం శ్రీనివాసరావు, ఎంపీటీసీ వేంపోగు నిర్మల, నేలపాటి శివయ్య, ఉన్నం శివయ్య, సూరె చెంచారావు, అమరయ్య, మోషే, గంటా నరసింహారావు, జి రామారావు, సూరె వెంకటేశ్వర్లు,అచ్యుతరావు, రత్నం, సూరె వెంకయ్య, జోసెఫ్, అంకారావు తదితర గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ రోడ్డులో ఆక్రమణలు తొలగిస్తాం

తహసీల్దార్ దానియేలు



ఆక్రమణలు పరిశీలిస్తున్న తహసీల్దార్ దానియేలు, కమిషనర్ శ్రీవిద్య

దాచేపల్లి : నడికుడి రైల్వేస్టేషన్ విస్తరణలో భాగంగా ఆక్రమణలు తొలగిస్తామని తహసీల్దార్ మీసాల దానియేలు అన్నారు. నారాయణపురం ఆర్‌అండ్‌బీ బంగ్లా నుంచి నడికుడి సచివాలయం వరకు రోడ్డు విస్తరణకు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రభుత్వం నుంచి రూ. 3.50 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో రోడ్డులో ఉన్న ఆక్రమణలను కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి తహసీల్దార్ దానియేలు బుధవారం పరిశీలించారు. స్టేషన్ రోడ్డు నిర్మాణ సమయంలో రోడ్డు కింద 200 అడుగుల స్థలం రికార్డులో ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. రోడ్డు విస్తరణ కోసం సుమారుగా 80 అడుగుల స్థలం అవసరమౌతుందని అధికారులు నిర్ణయించారు. రోడ్డు నిర్మాణంకు అవసరమైన స్థలంలో ఉన్న ఆక్రమణలు తొలగించేందుకు సంబంధిత వ్యక్తులకు నోటీసులు అందించామని, నోటీసులు అందుకున్న వారిని నుంచి సమాధానం వచ్చిన తరువాత తదుపరి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ దానియేలు చెప్పారు. విస్తరణ కోసం సహకరించాలని ఆయన కోరారు. వీఆర్వో షేక్ హస్సన్, 11వ వార్డు కౌన్సిలర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన చెరువు అభివృద్ధి పనులు

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

వెల్దుర్తి: మండలంలోని కండ్లకుంట గ్రామ సమీపంలో ఉన్న పాడెమ్మ చెరువు అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ చెరువులో వేసవి కాలంలో సైతం నీరు నిల్వ ఉండేదని గత పదేళ్ళ క్రితం చెరువులో పిడుగులు పడడంతో నీరు నిల్వ ఉండకుండా అడుగంటి పోతుండడంతో గ్రామంలోని పశు సంపదకు తాగటానికి నీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ చెరువును అభివృద్ధి చేస్తే గతంలో లాగే నీరు నిల్వ ఉంటే గ్రామంలోని పశువులతో పాటు ఇతర గ్రామాల పశువులు కూడా తాగడానికి నీళ్ళు ఉంటాయనే ఉద్దేశ్యంతో చెరువు పనులను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారన్నారు. ఈ చెరువు పనులు త్వరగా పూర్తి చేస్తే వచ్చే వర్షాకాలంలో నీరు నిల్వ ఉంటాయన్నారు. కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ ఇఇ వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ పిన్నెల్లి వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ఈడెబోయిన వెంకయ్య, అమరయ్య, పిన్నెల్లి వెంకటలక్ష్మారెడ్డి, మోదుగుల వెంకటరెడ్డి, నర్రావుల అయ్యన్న, తంగిరాల బుజ్జి, జంగిలి శ్రీనివాసరావు తదితరులున్నారు.

తప్పుడు ఆరోపణలు చేయడం తగదు

వైఎస్సార్ సీపీ నేతలు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గురజాల : వైఎస్సార్ సీపీపై లేనిపోని ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని దైద గ్రామ సర్పంచ్ బండి సైదమ్మ శంకర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో దైద, తేలుకుట్ల గ్రామస్తులు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పార్టీ పెద్దలు, కార్యకర్తల అంగీకారంతోనే సర్పంచ్ పదవిని మొదటి విడత లావూరి లక్ష్మమ్మ భాయ్ మొదటి సంవత్సరం సర్పంచ్‌గా ఎన్నుకోవడం జరిగిందని జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి సుమారుగా రూ. 8 లక్షలకు పైగా నిధులు డ్రా చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఎన్నికల సమయంలో లక్ష్మమ్మ భాయికి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదని కానీ అప్పుల పాలై పొలం అమ్ముకున్నామని చెప్పడం దారుణంగా ఉందన్నారు. సర్పంచ్ భర్త కరోనా సోకి వైద్యశాలలో వుంటే మండల స్థాయి పెద్దలతో కలిసి రూ.1.80 లక్షలు వైద్యులకు ఇచ్చి వైద్యం సక్రమంగా అందించే విదంగా వైద్యులతో మాట్లాడిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుల కనుసన్నాల్లోనే కావాలనే వైఎస్సార్‌సీపీపై బురద జల్లే పనులు చేస్తున్నారని అటువంటి పనులు ఇకనుంచి మానుకోవాలన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చొరవతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. లేనిపోని మాటలతో ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. అప్పుల బాధ ఎక్కువ కావడంతోనే ఎలక్షన్‌లకు ముందే అమ్ముకోవడం జరిగిందని ఎన్నికల్లో ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదని. పార్టీ నుంచి నష్టపోయినట్లు నిరూపిస్తే మేము బాధ్యత వహిస్తామన్నారు. ఆరోపణలు చేసేటప్పుడు నిజనిజాలు తెలుసుకుని చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గాడిపర్తి వెంకటేశ్వర్లు, గుండెబోయిన సోమయ్య, లింగయ్య, నారాయణ, మల్లయ్య, ఎంపీటీసీ బాణావత్ నరసింహనాయక్, దాసరి లక్ష్మయ్య, ఆమరయ్య, టి నాగరాజు, మల్లయ్య, కడియం బాబు, తదితరులున్నారు.

పలువురు వైఎస్సార్ సీపీలో చేరిక



పార్టీలోకి చేరిన వారికి కండువాలు కప్పుతున్న పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు పిన్నెల్లి



పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికిన ప్రభుత్వ విప్ పీఆర్కే

వెల్దుర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెంచు, గిరిజనుల కోసం అటవీ హక్కుల చట్టాలను తీసుకొచ్చి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని హనుమాపురంతండాకు గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారు మండల పరిషత్ అధ్యక్షులు సబ్బసాని కోటిరెడ్డి, గోళ్ళ యర్రబ్బాయ్, రమావత్ లక్ష్మానాయక్‌ల ఆధ్వర్యంలో హనుమాపురం తండాకు చెందిన జల్లా యర్రయ్య, కొండలు, వీరయ్య, మండ్లి కొండలు, ఈదయ్య, గురవయ్య, జల్లా శ్రీనులతో పాటు మరో మూడు కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుంచుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు పేద ప్రజలందరూ జేజేలు పలుకుతున్నారని, రాష్ట్రంలో 87 శాతం కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మనందరం సీఎం జగన్‌కు మద్దతు పలకాలన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సీఎం జగన్ చేస్తున్న మేలును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బొడ్డపాటి వెంకటరెడ్డి, మేడబోయిన కృష్ణ, అందుగుల చంద్రయ్య, మేడబోయిన కోటయ్య, దాసరి శ్రీనివాసరావు, దాసరి వెంకట్రామయ్య, కంపసాటి కాటంరాజు పలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం పార్టీలో చేరికలు

దుర్గి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం పట్ల పెద్ద ఎత్తున ప్రజల నుంచి మద్దతు లభిస్తోందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో దుర్గి మండలం కంచరగుంట గ్రామానికి చెందిన 25 యానాది సామాజిక వర్గానికి చెందిన అద్దూరి సాంబశివరావు జంపాన్ని ఆంజనేయులు, చలంచర్ల కొండలు, చెడమల జగన్, అల్లూరు గోపి, జంపాలి శివయ్య, అద్దూరి అనిల్, బాబు, జంపాని నాగాంజనేయులు, దుర్గారావు, తదితర కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శెట్టిపల్లి కోటేశ్వరరావు, వాసు, గ్రామ సచివాలయ కన్వీనర్ మాదాసు శ్రీరామ్మూర్తి, బొంత వెంకటేశ్వర్లు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి సీఎం జగన్ అధిక ప్రాధాన్యత

వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంతు నాయక్



వెల్దుర్తి: గిరిజనుల సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇచ్చారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంతు నాయక్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 2019 లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వాలు అమలు చేసిన ఎస్సీ, ఎస్టీ పథకాల పేర్లను మార్చి అమలుపరుస్తోందని, వైఎస్సార్ సీపీ ఎస్టీల పథకాలను రద్దు చేసిందని టీడీపీ, ఎల్లో మీడియాలు తమ రాజకీయ లబ్ధి కోసం వైఎస్సార్ సీపీ పై దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. దేశంలోనే ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేకంగా కమీషన్లను ఏర్పాటు చేసి వారికి అందాల్సిన అన్నీ హక్కులు, ప్రయోజనాలు అమలు చేసి వారికి న్యాయం చేస్తున్నవి కనబడటం లేదాని ప్రశ్నించారు. 10 సం''రాల కాల పరిమితి ముగుస్తున్న విషయాని దృష్టిలో పెట్టుకుని మరో 10 ఏళ్ళు పొడిగిస్తూ జీఓ ఇచ్చారన్నారు.

అధిక ధరలకు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

దుర్గి: రబీ సీజన్‌లో మండల వ్యాప్తంగా 1190 ఎకరాల్లో మొక్కజొన్న, కంది, శనగలు, మొదలగు పంటలు సాగుబడిలో ఉన్నాయని, మండల వ్యవసాయ అధికారి పై అమిర్‌రెడ్డి ఓ ప్రకటనలో బుధవారం తెలిపారు. వరి పంట ప్రస్తుతం కోత దశలో మొక్కజొన్న కంది స్టేజిలో, కంది పూత దశలో ఉందని ప్రస్తుతం వాటికి తగిన సస్యరక్షణ చర్యలు తీసుకుని అధిక దిగుబడులు పొందే విధంగా రైతులు స్థానిక రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలలో, ప్రైవేటు డీలర్ల వద్ద కలిపి మొత్తం 294 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని యూరియా ఎంఆర్‌పి రూ. 267 మించి అమ్మితే 8331056956 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. మండలంలో ప్రైవేటు డీలర్లు ఇతరులు అధిక ధరలకు అమ్మినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

మార్కెట్ యార్డు చైర్మన్‌కి ఘన సత్కారం



మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటేశ్వరరెడ్డిని సత్కరిస్తున్న మార్కొండారెడ్డి , పార్టీ నేతలు

మాచర్ల: మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డిని రెడ్డి జన సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, రెడ్డి జన సేవా సమితి అధ్యక్షులు వెన్నం వెంకటరెడ్డి, గౌరవాధ్యక్షులు కోలా నరసింహ్మారెడ్డి, సీహెచ్ వెంకటేశ్వరరెడ్డి, న్యాయవాది సీహెచ్ నాగిరెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో తాడి వెంకటేశ్వరరెడ్డిని సత్కరిస్తూ జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వరరెడ్డి సేవలను గుర్తించి పదవి కేటాయించిన పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి జన సేవా సమితి సభ్యులు శీలం మల్లారెడ్డి, ఎం మహేశ్వరరెడ్డి, బి చెంచిరెడ్డి, పి వెంకటరెడ్డి, శౌంతిరెడ్డి నాగిరెడ్డి, కొండా రఘురామిరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు. మదర్ సేవా సమితి ఆధ్వర్యంలోకూడా ఘనంగా సత్కరించారు.